# అద్దాలమేడ

-యలమర్తి అనూరాధ

మబ్బులు దట్టంగా కమ్ముకుని ఆకాశాన్నంతా ఆవరించాలని తాపత్రయపడుతుంటే ఆ వింతను ఆదమరచి చూస్తున్న ఆనంద శ్రీవారు శ్రీధర్ కోసం పొయ్యిమీద టీ కాస్తున్న విషయం కూడా మరచిపోయింది. ఉన్నట్టుండి టప్...టప్‌మని పెద్ద పెద్ద చినుకులు పడడం ప్రారంభించాయి. అంతే! ఈ లోకంలోకి వచ్చిన ఆమె హడావుడిగా వంటగదివైపు పరుగెత్తింది. అప్పటికే సగమైపోయిన టీని చూసి నాలుక కరుచుకుని గ్లాసులో పోయబోతూ ఆగిపోయింది. నిగనిగలాడే గ్యాస్ పొయ్యిమీద మరక. అదేమిటా అని ఒక వేలు ఆనించింది. కరెంట్ షాక్ కొట్టినట్టు జివ్వుమన్నాయి నరాలు. కెవ్వున కేక పెట్టింది.

పేపరు చదువుకుంటున్న శ్రీధర్ కంగారుగా "ఏమైంది?" అంటూ వంటింట్లోకి వచ్చాడు.

"అరెరె... ముందు ఆ వేలుని ఐస్‌గడ్డమీద పెట్టు" అంటూ ఫ్రిజ్‌లోంచి ఐస్‌క్యూబ్స్ ట్రే తెచ్చాడు.

దానిమీద వ్రేలు వుంచినా చలనం తెలియడంలేదు.

పదినిముషాల వరకూ అలా బాధపడ్డాక కాస్త తెప్పరిల్లింది.

"నొప్పి తగ్గిందా?" తననే ప్రేమగా చూస్తున్న శ్రీధర్‌ను చూస్తూ-

"కొద్దిగా ఉంది. అయినా అంత కంగారు దేనికి మీకు?"

"ఏమో నాకు తెలియదు. నువ్వు చిన్న కేక పెట్టినా నా గుండెల్లో రైళ్లు పరుగెడుతాయి. నీకే మైపోయిందో అనే దడ. ఒక్కసారి అలాంటి టైమ్‌లో నీ చెవిని నా గుండెమీద పెట్టి వింటే నువ్వలా అరవ్వు."

"నిజంగా ప్రాణం పోయినంత పనైంది. అరవకుండా ఉండలేకపోయాను. నాకు తెలియకుండానే అరుపు వచ్చేసింది. సారీ..."

"సరేలే..అయిపోయిందిగా. నాకు ఆఫీసుకు టైమ్ అవుతోంది. వెళ్లిరానా?"

"అదేమిటి టీ త్రాగకుండానే? భలేవారే. క్షణంలో తెస్తాను" అంటూ మళ్లీ కాసిని పాలు పోసి టీ మరగబెట్టింది.

అప్పుడర్థమయింది గ్యాసు పొయ్యిలో ఒక వైపు బర్నర్ దగ్గర లీకేజ్ ఉందని. అందుకే పొయ్యి కాలి అలా టీ పొడి రంగులో మరక పడిందని.

"గ్యాస్ మెకానిక్‌ని పిలిచి ఒకసారి చూపిస్తే మంచిది. అది ఎప్పటికీ అలా వాడడం డేంజరే" అంది అతనితో.

టీ తాగి ఆ కప్పు ఆమెకు ఇచ్చేస్తూ "అలాగే" అని బ్యాగ్ తీసుకుని బయటకు వెళ్లిపోయాడు. అలా రెండురోజులైనా 'చెబుతా' అంటూనే ఉన్నాడు కానీ మెకానిక్ రాలేదు.

★★★

ఆనంద ఇల్లంతా సర్ది ఆ రోజు వచ్చిన పేపరు తిరగెయ్యసాగింది. పన్నెండేళ్ల పాపను రేప్ చేసిన అధముడు...హెడ్డింగ్ చూసి మనుషులు ఇలా ఎందుకు తయారవుతున్నారని ప్రశ్నించుకుంటూ ఆ వార్త అంతా చదివింది. ఆడుకోవడానికి వెళ్లిన పాపను రేప్ చేసాడని సారాంశం.

రక్తం కుతకుత ఉడికిపోయింది. ఏదో ఆవేశం. ఇలాంటివాళ్లను బంగాళాదుంపను తరిగినట్లు ముక్కలు ముక్కలుగా తరిగినట్లు తరిగేసి ఉప్పుకారం చల్లాలి. లేకపోతే రాస్కెల్స్ ఆ పసిదానితో ఆటలా? ఆ రోజంతా అదోలా అదే ఆలోచనతో గడిపింది.

డ్యూటీ నుంచి వచ్చిన శ్రీధర్‌కి ఆ విషయం చెప్పి మళ్లీ వాడినో వంద తిట్లు తిట్టాకగానీ ఆమెకు మనశ్శాంతి లభించలేదు.

"సరే! శృతి, కీర్తన ఏరి?" అడిగాడు.

"కాసేపు ఆడుకుని వస్తామని వెళ్లారు. వెళ్లొద్దని ఎంత చెప్పినా వినలేదు. ఏడ్చి మరీ వెళ్లారు" అందామె.

విప్పిన ప్యాంట్‌ని మళ్లీ తొడుక్కుని "వాళ్లను తీసుకువస్తాను. తలుపు వేసుకో" అని చెప్పి వెళ్లాడు కంగారుగా.

పదినిముషాల్లో అందరూ కలసి వచ్చారు.

వాళ్లిద్దరూ ఏడుస్తూ "మమ్మీ! మేం ఆట మధ్యలో ఉంటే డాడీ చెప్పినా వినకుండా తీసుకువచ్చేసారు" అన్నారు.

"సరే... రేపు వెళ్లి పూర్తిగా ఆట అయ్యేంతవరకు రావద్దు ఏం" అని బుజ్జగిస్తేకానీ వాళ్లిద్దరూ ఊరుకోలేదు.

ఆ రోజు రాత్రి పిల్లలను చదివించి భోజనాలు పెట్టి పడుకోబెట్టేసరికి పదయింది.

"భోజనం చేద్దామా?"

"ఆనందా! ఇలారా...నీకో విషయం చెప్పాలి. తరువాతే భోజనం"

"ఏమిటి?" అంది ప్రక్కనే కూర్చుంటూ.

"పిల్లలను ఇక ఎవరింటికీ ఆడుకోవడానికి పంపకు. రోజులు బాగాలేవు. అలాంటి వార్తలు పేపర్లలో చదివాక కూడా వాళ్లు ఏడుస్తున్నారని బయటకు పంపితే తరువాత మనం ఏడవాలి"

"సరే" అని అతనికయితే సమాధానమిచ్చిందిగానీ తన మనసుకు జవాబిచ్చుకోలేకపోయింది.

"ఒకరి తప్పుకు ఒకరు బాధ్యులా? పాపం

వాళ్లకి ఆటలు కూడా కరువేనా?''

కలత నిద్రలోనే ఆ రాత్రి రెప్ప మూసింది.

★★★

ప్రొద్దునే రోడ్డుమీద ఏదో కలకలం. ఏమిటా అని చూస్తే అంట్లు తోముకునే అప్పాయమ్మ చచ్చిపోయింది. అయ్యో అనిపించింది. అరవై దాటింది.

'ఎందుకు కష్టపడడం. హాయిగా కొడుకు, కోడలు దగ్గర ఉండక' అని తను ఎన్నోసార్లు అనేది.

"కాలూ చేయి ఆడినంతకాలం ఇలా చేసు కుంటా. ఆ తరువాత ఆడి దగ్గరకు వెళ్లడం ఎలాగూ తప్పదుకదా''అనే అవ్వ సమాధా నంలో దాగున్న వ్యక్తిత్వం తను వెన్ను తట్టేది. నిన్న అందరిళ్లల్లో పాత్రలు తోమి సజీవంగా ఉన్న అవ్వ ఈ రోజులేదు.

ఇంతలో తలుపు తోసుకుంటూ ప్రక్కింటి



పద్మజ వచ్చింది.

"అవ్వను రేప్ చేసారుట. అందుకే చచ్చిపోయింది. అందరి నోళ్లల్లో అదే మాట. నీ చెవిన వేసి పోదామని వచ్చాను. ఇంకా అందరికీ చెప్పాలి. నేను వస్తా" అంటూ వెళ్లిపోయింది.

ఏదో మామూలు వార్తలా ఎలా చెప్పి వెళ్లింది? హృదయమంతా కలచి నట్లయింది.

ముసల్దాని నాకేంటి అనుకున్న అవ్వ చివరిక్షణంలో ఎంత బాధ అనుభ వించిందో? సన్నగా, వంగిన నడుములో నరాలు కనిపించేటట్లు ఉండే అవ్వలో కూడా వాళ్లకి ఆడది కనిపించిందా? కిరాతకులు!

అప్పడాన్ని వేయించినట్లు సలసలా కాగే నూనెలో ఇలాంటివాళ్లను వేయించాలి. కసి, బాధ కలగాపులగమై కన్నీళ్ల రూపంలో బయటకువ చ్చాయి.

పసిపాపలేదు, ముసలమ్మలేద. ఆడది కనిపిస్తే చాలు అన్నట్లు తయార




## మానవహక్కుల కోసం...

మానవ హక్కుల పోరాటానికి 60 ఏళ్ళు నిండిన నేపధ్యంలో మనుషుల్ని దొంగ రవాణా చేయటాన్ని వ్యతిరేకిస్తూ జర్మనీలోని మ్యూనిక్ ఎయిర్‌పోర్టులో ఒక మహిళ తనొక పారదర్శకమైన పెట్టెలో ఇరుక్కుని పడుకుని నిరసన తెలిపింది.

## ద్రాక్షపళ్లు గుండెకు మంచివి

ఇటీవల అమెరికాలో మిచిగన్ యూనివర్శిటీలో జరిగిన ఒక పరిశోధనలో ద్రాక్షపళ్లవల్ల రక్తపుపోటు తగ్గుతోందని, తత్ఫలితంగా అది గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుందని వైద్య నిపుణుల బృందం నిర్ధారించింది.

-తటవర్తి




వుతున్నారే ఈ మనుషులు? అనుకుంటూ అవ్వ శవాన్ని చూడడానికి బయ లుదేరాను. నిస్తేజంగా అవ్వ శవాన్నే చూస్తుండిపోయాను.

ప్రక్కరూమ్‌లోంచి అంతా విన్న శ్రీధర్ ఆమెను వెన్నంటే వచ్చాడని కూడా ఆమెకు తెలియలేదు.

ఓదార్పుగా ఆమె భుజంమీద తట్టాడు. ఇంటికి వచ్చేసినా మనిషి కాలేక పోయింది.

"ఇలా ఎందుకు జరుగుతోంది?" అంటూ అతని ఎదపై వాలి వెక్కివెక్కి ఏడ్చింది.

ఆర్తిగా ఆమెను అక్కున చేర్చుకుని తలమీద నిమురుతూ "ఎందుకంటే ఏం చెబుతాం? ఒకటా రెండా? ఎన్నో కారణాలు. శృంగారం రోడ్డుమీద విహరిస్తోంది.

పుస్తకాలలో, టీవీలలో, సినిమాలలో, గోడలమీద... ఇంకా ఎన్నిచోట్లో! ఆడవారిని ఎంత అసభ్యంగా చూపాలో అంత దారుణంగా చూపిస్తు న్నారు.

అవన్నీ చూసినవారు ఇలా కాక ఎలా తయారవుతారు? అదే కాకుండా మనుష్యుల్లో మమతలు కూడా కరువయ్యాయి. నీ నా బేధాలు లేకుండాపో యాయి.

ఆ లోపం ఇలా రాక్షసత్వంగా బయటపడుతోంది. నువ్వు ఏదైనా పని ఉండి బయటకు వెళితే వచ్చేంతదాకా నేనెందుకు ఆరాట పడతానో ఇప్పటి కైనా అర్థమయిందా? అద్దాలమేడలాంటిది సంసారం. ఎవరు రాయి విసి రినా పగిలిపోతుంది. అందుకే ఈ నా తాపత్రయం."

"అంతేనా? అలాంటివాళ్లను మార్చలేమా?"

"ఎందుకు మార్చలేం? మన సాంప్రదాయాన్ని గౌరవించి స్త్రీలకు నిండుగా బట్టకప్పితే ఇలాంటివి సగం వరకు నిలిచిపోతాయి. మన విలువ లను మన్నించడం ప్రారంభిస్తే ఈ అఘాయిత్యాలు ఆగిపోతాయి. ఇది ఒక రివల్ల అయ్యే పనికాదు. అందరూ ఇది తమ కర్తవ్యంగా భావించాలి. ఇలా జరగనప్పుడు అలాంటి వాళ్లను మార్చడం ఎవరి తరమూకాదు."

అదంతా జరిగే పనేనా అనే దిగులుతో జ్వరం తెచ్చుకుంది. వేల ప్రశ్నలు ఆమె మదిలో.

ఆమె బ్రెయిన్ వేడి శరీరానికి పాకిందో, శరీరం వేడి మెదడుకు చేరిందో మూడురోజులు ఒళ్లు తెలియని జ్వరంతో శ్రీధర్‌ని బెంబేలుపెట్టించింది.

వాళ్ల అమ్మకు కబురు పెట్టి రప్పించారు.

★★★

నాలుగోరోజు పథ్యం పెట్టారు.

అప్పుడు వంటింట్లోకి వచ్చింది. రెండు పొయ్యిలు వెలుగుతున్నాయి.

"అరె... గ్యాస్ స్టవ్ బాగు చేయించారే?" అంది ఆశ్చర్యంగా.

"నిన్న ఆదివారం కదా. దగ్గరుండి వెంటబెట్టుకుని వచ్చి బాగు చేయిం చారు అల్లుడుగారు" అంది.

నీరసంగా ఉన్న భర్తను చూస్తూ "జ్వరం నాకా? మీకా?" అంది.

"మనకి" అంటూ నవ్వాడు.

"స్టవ్ బాగు చేయించేసారే?"

"నేనున్నప్పుడే చేయిద్దామని. అంతకన్నా ఏంలేదు."

ఆ ఒక్క మాటలో వేల వేల అర్థాలు. అంతకుమించి తన అనుకునేదాన్ని భద్రంగా కాపాడుకోవాలనే తన అతని చూపులలో. ఆనంద కళ్లల్లో ఆనంద భాష్పాలు అంతు తెలియని అతని ప్రేమకు గుర్తుగా!

★